ప్రజాశక్తి
బుధవారం 13 డిసెంబర్ 2023
5
అల్లూరి సీతారామరాజు

తపాలా సిబ్బంది నిరసన

ప్రజాశక్తి - పెదబయలు:తపాలా శాఖ కేంద్ర కమిటీ యూనియన్ పిలుపు మేరకు మంగళవారం స్థానిక సబ్ పోస్ట్ కార్యాలయ వద్ద తపాలా సిబ్బంది నిరసన చేపట్టారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. గ్రాడ్యుటీ 1,50,000 నుండి 5లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కేశవ ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు

నిరసన చేపడుతున్న సిబ్బంది

సమస్యలు పరిష్కరించాలని..

అంగన్‌వాడీల నిరసనలు

అనంతగిరిలో మాట్లాడుతున్న జెడ్‌పిటిసి గంగరాజు

అరకులో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ అంగన్వాడీ యూనియన్ల పిలుపు మేరకు అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు, మినీ వర్కర్లు చేపట్టిన సమ్మె తొలిరోజు మంగళవారం జిల్లాలో విజయవంతమైంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు విధులను బహిష్కరించి ఐటిడిఎ, రెవెన్యూ, ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

చింతూరు : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె ప్రారంభించిన అంగన్వాడీలు మంగళవారం చింతూరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట సిఐటియు, ఎఐటియుసి అనుబంధ అంగన్వాడీ యూనియన్ల ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన శిబిరాన్ని సిఐటియు ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తుందని సోమవారం వరకు అంగన్వాడీ కార్మికులందరూ ఎంతో ఆశతో ఎదురు చూశారని, అయినా ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడంతో అనివార్యంగా సమ్మె చేయాల్సి వస్తోందని చెప్పారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, 2017 నుండి పెండింగ్‌లో ఉన్న టీఏ, డీఏ బిల్లులు చెల్లించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని, నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వాలని, తెలిపారు. వినతి పత్రాన్ని ఐటిడిఏ పిఓ కావూరి చైతన్యకు అందజేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆదివాసీ అడ్వకేట్ పాయం రవి వర్మ, ఎపి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్, ఎంపీటీసీ వేక రాజ్ కుమార్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చింతూరు మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్, నాయకులు బీరబోయిన దిలీప్, ఏఐటీయూసీ నాయకులు రాజకుమారి, సత్యవతి, అంగన్వాడీ యూనియన్ నాయకులు వెంకటరమణ, జయ, కామేశ్వరి, చిట్టమ్మ, వసంత, పార్వతి దుర్గ పాల్గొన్నారు.



చింతూరులో వినతిపత్రం అందజేత

ఎటపాక : అంగన్వాడీలు, లబ్ధిదారుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ అంగన్వాడీలు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆందోళన కార్యక్రమాన్ని చోడవరం ఎంపీటీసీ కుమారి ప్రారంభించారు. వీరి ఆందోళనకు పిఎన్ఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐవి, డివైఎఫ్ఐ నాయకులు ఎ.రాము సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు సూర్యకుమారి, వీరమ్మ, విజయకుమారి, రాణి, రమణ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమం మరింత తీవ్రవంతం చేస్తామని సిఐటియు రంపచోడవరం జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోశాధికారి కెవిఆర్ లక్ష్మి హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్షకు డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు టి శ్రీను మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.సింగరమ్మ, కె.మంగమ్మ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం ఎదురుగా అంగన్వాడీలు నిరసన దీక్ష చేపట్టారు. దీక్షకు డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు టి శ్రీను మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు, యూనియన్ మండల కార్యదర్శి కె.వెంకటలక్ష్మి, యు.రాజేశ్వరి, ఎల్.సత్యవతి, కె.లక్ష్మీ, ఎం చిన్నమ్మలు, రమణి, సుందరమ్మ పాల్గొన్నారు.

మారేడుమిల్లి : మారేడుమిల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ, యూనియన్ నాయకులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

కొయ్యూరు : అంగన్వాడీల డిమాండ్ల సాధనకై ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో గిరిజన సంఘ: నాయకులు ఎస్.సూరిబాబు, యూనియన్ నాయకులు అచ్చియమ్మ, ముత్యాలమ్మ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పాడేరు:పాడేరు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యుడు సుందర్‌రావు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డివిజన్ నాయకులు చిన్నారి, కుమారి, ఇంద్ర లక్ష్మి దేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్:అంగన్వాడీలకు తెలంగాణ కంటే అదనంగా జీతం పెంచి ఇస్తానని చెప్పి మాట తప్పిన వైసిపి జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. తహశల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్లు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.నాగమ్మ, ప్రాజెక్టు కమిటీ నాయకులు పాంగి వెంకటలక్ష్మి, లక్ష్మి, నిర్మల, జానకి, భవాని, సీత, గౌరమ్మ, వంజన పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కార్మికులు బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షురాలు కే కొండమ్మ మాట్లాడుతూ, సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కే.సత్యవతి, జి.పవిత్ర పాల్గొన్నారు.

అనంతగిరి:అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని స్థానిక సిపిఎం జెడ్పిటిసి దీసరి. గంగరాజు విమర్శించారు. సమ్మె శిబిరం వదద ఆయన టోకూరు సిపిఎం సర్పంచ్ కె మొస్య, మండల కార్యదర్శి ఎస్.నాగులు, అంగన్వాడి హెల్పర్ యూనియన్ నాయకురాలు సిఎస్,కళావతి, పి,మంజుల, లక్ష్మి, చిలకమ్మ పాల్గొన్నారు

ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు కార్యదర్శి కొర్ర శంకర్రావు ఆధ్వర్యంలో అంగన్వాడీలు సమ్మెను నిర్వహించారు. సిపిఎం నేతలు కుర్ర త్రినాథ్, పాంగి భీమరాజులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నపుడు జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా ఉద్యోగ భద్రత కల్పిస్తానని చెప్పి విస్మరించారన్నారు. అంగన్వాడి యూనియన్ గౌరవ అధ్యక్షులు కాంతమ్మ, సెక్రటరీ ఈశ్వరి, ఎస్.పార్వతి, సుజాత పాల్గొన్నారు.

పెదబయలు :స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో దీక్షలు ప్రారంభించారు. అంగన్వాడీ సంఘం అధ్యక్షులు టి.రాజమ్మ మాట్లాడుతూ. చర్చలకు పిలిచి కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు టి.రాజమ్మసుశీల, మంగమ్మ, పద్మ, రూప పాల్గొన్నారు

హుకుంపేట:స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ మండల అధ్యక్ష కార్యదర్శులు అప్పలకొండమ్మ, క్రిష్ణ వేణి ఆధ్వర్యాన సమ్మె చేపట్టారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాఅధ్యక్షులు టి.కృష్ణారావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా నాయకులు రాజ్యలక్ష్మి, చిన్నారి, పద్మ పాల్గొన్నారు.

జి.మాడుగుల:సమస్యల పరిస్కారంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు గిడ్డి మొదకొండమ్మ విమర్శించారు. ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో సమ్మెను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, సింహాచలం, రాజేశ్వరి, వరాలమ్మ, పూర్ణ, కాంతమ్మ పాల్గొన్నారు.

చింతపల్లి:ప్రభుత్వం దిగివచ్చే వరకు అంగన్వాడీల సమ్మె ఆగదని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ పేర్కొన్నారు. స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద సమ్మెలో పాల్గొన్న చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, చర్చల పేరుతో అంగన్వాడి సమస్యలను పక్కనపెట్టి నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు పెంటమ్మ, రాములమ్మ, లక్ష్మి, రాజేశ్వరి, పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వ కాలయాపన

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విఆర్.పురంఅంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. సమ్మెలో భాగంగా అంగన్వాడీలు మంగళవారం స్థానిక రేఖపల్లిలో నిర్వహించిన నిరాహార దీక్షా శిబిరాన్ని శ్రీనివాసరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. నిరసనకారులకు పూలదండలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించకుండా ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తుందన్నారు. దీంతో దేశంలో పోషకాహార లోపం పెరిగి, ఆకలి సూచీలో మన దేశ స్థానం ప్రపంచంలో దిగజారిందని పేర్కొన్నారు. రకరకాల పథకాల పేర్లతో మభ్యపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన సరుకులు సరఫరా చేయడం లేదన్నారు. అనేక యాప్‌లు పెట్టి వర్కర్లపై తీవ్ర పని ఒత్తిడి పెంచిందన్నారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమానికి టిడిపి మాజీ ఎమ్మెల్యే వంతెల రాజేశ్వరి, విఆర్ పురం జడ్పిటిసి వల్ల రంగారెడ్డి, సిపిఎం ఎంపిపి కారం లక్ష్మి సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ, నాయకులు సున్నం రంగమ్మ, రాజేశ్వరి, నాగమణి, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

మాట్లాడుతున్న ఎంపిపి సార్ల లలితకుమారి

గ్రామీణ తపాలా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఎటపాక

గ్రామీణ తపాల ఉద్యోగులకు సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, వారిని రెగ్యులరైజ్ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల దేశవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా ఎటపాక మండలం నెల్లిపాకలో తపాలా ఉద్యోగులు సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారి నిరసన శిబిరాన్ని వి శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగులకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, ఏడవ వేతన సంఘం సిఫార్సులు అమలు చేయాలని, పెన్షన్ భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల యూనియన్ రాజమండ్రి డివిజన్ ప్రెసిడెంట్ సిహెచ్ రామ్మోహన్‌రావు, అసిస్టెంట్ సెక్రటరీ గంపల హరినాథ్, సిహెచ్ శ్రీనివాసరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా మండల పరిషత్తు సమావేశం

ప్రజాశక్తి-మారేడుమిల్లి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సార్ల లలిత కుమారి అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా జరిగింది. సమావేశానికి నామమాత్రంగానే పంచాయితీ సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యారు. కొంతమంది సర్పంచులు అడిగిన ప్రశ్నలకు అధికారులు పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. పంచాయతీలకు నిధులు లేక గ్రామాల్లో ఏ చిన్న పని చేయలేకపోతున్నామని సభ్యులు వాపోయారు. అధికారులు స్పందించి పంచాయతీలకు నిధులు కేటాయించాలని సర్పంచులు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొర్లె బాలాజీ బాబు, ఎంపీడీవో ఏ.వీర కిషోర్, ఎమ్మార్వో శ్రీనివాస్, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి సార్ల లలితకుమారి

ధాన్యం రంగుమారినా కొనుగోలు

రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్

ప్రజాశక్తి-రంపచోడవరం

రంగు మారిన ధాన్యం కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ అన్నారు. మండలంలోని ఐ.పోలవరం రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. తూనికలు, తేమ శాతం కొలిచే యంత్ర పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకాలలో ఎట్టి పరిస్థితులలో తేడా రాకూడదన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు గోనె సంచులు అందించాలని, సకాలంలో లారీలను మిల్లర్ల ద్వారా రైతుల వద్దకు రప్పించాలని, ధాన్యం రవాణాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, ధాన్యాన్ని దళాలకు తక్కువ రేటుకు అమ్మకుండా చర్యలు చేపట్టాలని, వీటిపై రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయశాఖ సిబ్బందిని ఆదేశించారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొంటుందన్నారు. సబ్ కలెక్టర్ వెంట వ్యవసాయ అధికారి కె.లక్ష్మణరావు, ఆర్‌బికె సిబ్బంది టి.మురళీకృష్ణ తదితరులున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

సహజ ఔషధ మొక్కలు పెంచాలి

పారం పర్య వనమూలిక వైద్య సదస్సులో జమాల్ ఖాన్

జమాల్ ఖాన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చింతూరు : పిల్లలకు, భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలంటే ప్రతి ఒక్కరూ ఔషధ మొక్కలను, వృక్షాలను పెంచాలని ప్రముఖ ఆయుర్వేద వనమూలికా వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ పిలుపునిచ్చారు. పారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా, మునగపాకలోని రాహుల్ గాంధీ కళ్యాణ మండపంలో ఈ నెల 11, 12 తేదీల్లో రెండు రోజుల పాటు ఔషధ మూలికా విజ్ఞాన సదస్సు జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ దీర్ఘకాలిక, ప్రాథమిక ఆరోగ్య రక్షణ సహజ పద్ధతిలో నయం చేసుకోనే విధానంపై అవగాహన కల్పించారు. సంప్రదాయ అలవాట్లు, ఆహారం, విహారం క్రమబద్ధీకరించుకుంటూ, వంట ఇంట్లో సహజ ఆహారానికి వాడే మూలికలు, పరిసరాలో దొరికే సహజ ఔషధ మొక్కలు వినియోగంతో సులభంగా వ్యాధిని తగ్గించుకోవచ్చని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెప్పారు. వ్యాధి ఔషధంతో కంటే ఆహారపు అలవాటులతోనే తగ్గుతుందని, వ్యాధి నిరోధక శక్తి లేనిదే ఏ ఔషధమూ పనిచేయదని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి పౌరుడు ఔషధ మొక్కలు పెంచి, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ సదస్సులో అనేక రకాల మొక్కలను వసుదేక వనం ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వైద్య పండిత అవార్డుతో పారంపర్య వైద్య మహా సంఘం ప్రతినిధులు చంద్రశేఖర్‌రాజు తదితరులు జమాల్ ఖాన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనమూలికా వైద్యులు అలుగోలు ప్రసాదరావు, ఎస్‌కె.సుబానీ, అల్లక రాజు ప్రసాద్, పెంచలయ్య, ఎస్‌కె.వల్లి, డాక్టర్ అలీ అహ్మద్, డాక్టర్ లక్ష్మణ్ , డాక్టర్ మోహన్, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 150 మంది పరంపర్య వైద్యులు పాల్గొన్నారు.

ఆంగ్ల ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-మారేడుమిల్లి

మారేడుమిల్లి గురుకుల పాఠశాలలో 2023- 24 విద్యా సంవత్సరంలో పొరుగు సేవలు (ఔట్సోర్సింగ్) పద్ధతిలో ఇంగ్లీష్ మీడియం బోధించడానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మారేడుమిల్లి ఏపీ ట్రైబల్స్ వెల్ఫేర్ బాలుర పాఠశాలలో పీజీటీ ఇంగ్లీష్ సబ్జెక్టు బోధించడానికి పురుష అభ్యర్థులు పోస్ట్ గ్రాడ్యుయేషన్, బీఈడీ పూర్తి చేసి, కనీసం 50శాతం మార్పులతో ఉత్తీర్ణత పొంది, ఏపీ టెట్‌లో క్వాలీఫై అయ్యి, రెండు దశలలో ఇంగ్లీష్ మీడియం చదివి ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

వైద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న ఆశాలు, సిఐటియు నేత అప్పలనాయుడు

ఆశా కార్యకర్తల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-కొయ్యూరు

ఆశా వర్కర్లు, సిహెచ్‌డబ్ల్యుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన మండలంలోని డౌనూరు, కంఠారం, రాజేంద్ర పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వై అప్పలనాయుడు, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎస్.సూరిబాబు మాట్లాడుతూ ఆశా వర్కర్లు, సిహెచ్‌డబ్ల్యులు గ్రామాల్లో గర్భిణిలు, బాలింతలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న వారికి ఎన్నో సంవత్సరం నుండి సేవలందిస్తున్నారని తెలిపారు. వారికి కనీస వేతనాలు అమలు చేయాలని, నెల వేతనం రూ.26,000 ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, పని భారం తగ్గించాలని, సిహెచ్‌డబ్ల్యులను ఆశా వర్కర్లుగా మార్చాలని, మొబైల్ వర్క్ శిక్షణ ఇవ్వాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని, 62 ఏళ్ల రిటైర్మెంట్ జీవోని అమలు చేయాలని, ఏఎన్ఎం, హెల్త్ సెక్రటరీలు నియమాకలలో ఆశాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆశాలు, సిహెచ్‌డబ్ల్యులు అచ్చియ్యమ్మ, సావిత్రి, భవాని, పామూరు దేవుడమ్మ, సావిత్రి, నాగమణి, రత్న కుమారి, బి.లక్ష్మి, అచ్చమ్మ, జి లక్ష్మి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్, గ్రూప్స్ శిక్షణకు అర్హత సాధించిన వారు

17న రిపోర్ట్ చేయాలి

ప్రజాశక్తి-రంపచోడవరం, చింతూరు

సివిల్ సర్వీసెస్, గ్రూప్1, గ్రూప్2 ఉద్యోగాల నిమిత్తం శిక్షణ ఇచ్చేందుకు నిర్వహించిన అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన గిరిజన యువతీ యువకులు ఈనెల 17న రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో రిపోర్ట్ చేయాలని రంపచోడవరం, చింతూరు ఐటీడీఏల ప్రాజెక్టు అధికారులు సూరజ్ గనోరే, కావూరి చైతన్య మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఏజెన్సీలోని గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, సివిల్ సర్వీసెస్, గ్రూప్1, గ్రూప్2 ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే గిరిజన యువతీ యువకులకు శిక్షణ ఇచ్చేందుకు మొదటి లెవెల్, రెండో లెవెల్‌లో అర్హత పరీక్షలు నిర్వహించి, కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించామని, వాట్లో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులను శిక్షణకు ఎంపిక చేశామని తెలిపారు. ఈ విధంగా రంపచోడవరం డివిజన్లో 45 మంది, చింతూరు డివిజన్లో 19 మంది ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపిక కాబడిన అభ్యర్థుల జాబితా రంపచోడవరం, చింతూరు ఐటీడీఏల కార్యాలయాల నోటీస్ బోర్డుల్లోనూ, రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్ నోటీస్ బోర్డులోనూ ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ నెల 18 నుండి అనుభవజ్ఞులతో శిక్షణ ప్రారంభమవుతుందని వెల్లడించారు.

సిహెచ్‌డబ్ల్యుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి -అనంతగిరి: మారుమూల గిరిజన గ్రామాలలో నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న సిహెచ్‌డబ్ల్యుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్థానిక జెడ్పీటీసీ గంగరాజు విమర్శించారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సిలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో హాజరైన ఆయన మాట్లాడుతూ,న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలన్నారు. ఈనెల 14, 15 తేదీలలో 36 గంటల దీక్ష జరుగుతుందన్నారు.

18న ఐక్య క్రిస్మస్ వేడుక

ప్రజాశక్తి-ముంచింగి పుట్టు: మండల కేంద్రంలోని హెూలీ గ్రౌండ్ వద్ద ఈనెల 18న ఇమ్మానుయేలు పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నామని మండల పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ తెలిపారు. ఈ మేరకు గోడ పత్రికలను విడుదల చేశారు. 18న ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు హెూలీ గ్రౌండ్ ఆవరణంలో స్తుతి ఆరాధన సేవకుల బందంతో ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. మండల పాస్టర్ ఫెలోషిప్ ఇమ్మానుయేల్, మండల సెక్రటరీ పాస్టర్ ప్రసాద్, కన్వీనర్ సింహాచలం, ఆదాము పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శర్మ

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ శర్మ

ప్రజాశక్తి -పాడేరు: ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ శర్మ అన్నారు. మంగళవారం స్థానిక ఏపీఆర్జేసీలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గం ఏర్పాటుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. షెడ్యూల్ తెగల, షెడ్యూల్ కులాల నియోజకవర్గాల ఏర్పాటు పై వివరించారు.

స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

ఏకలవ్య పాఠశాలకు స్థల పరిశీలన

ప్రజాశక్తి -హుకుంపేట: మండలంలో ఏకలవ్య పాఠశాల నిర్మాణంకు ప్రాజెక్ట్ సెంట్రల్ కమిషనర్ భితిన్ చంద్ర రతున్ మంగళవారం భూ పరిశీలన చేశారు. మండల కేంద్రంలోనీ మట్టుజోరు పంచాయితీ నక్కలపుట్టు వద్ద స్థానిక రెవెన్యూ అధికారులు సేకరించిన 11 ఎకరాల భూమిని తహసిల్దార్ రాజ్య లక్ష్మి కమిషనర్ కు చూపించారు. భూమి పరిశీలించిన కమిషనర్ రతున్ సంతృప్తి వ్యక్తం చేశారు. భూమి దానం చేసిన గిరిజన రైతులు మాట్లాడుతూ, భూదానం చేసిన వారి కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్యలక్ష్మి, స్థానిక సర్పంచ్ సాంబ, తాడిగిరి సర్పంచ్ రంజిత్ కుమార్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు టి క్రిష్ణారావు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పాడేరు ఐటిడిఎ పిఒ అభిషేక్

సమావేశంలో మాట్లాడుతున్న పిఒ అభిషేక్

ప్రజాశక్తి పాడేరు: గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగు పడాలని స్పష్టం చేసారు. మంగళవారం ఐటిడిఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో 11 మండలాల ఏటిడబ్ల్యూఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో వైద్య సిబ్బంది, వైద్యాధికారులు సికిల్సెల్ ఎనిమియా పరీక్షలు నిర్వహిస్తే ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందించి ఎటిడబ్ల్యూఓల అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసారు. సంక్షేమాధికారులు గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. జువైనల్ జస్టిస్ ఆదేశాల మేరకు బాలికల ఆశ్రమ పాఠశాలలో అనధికార వ్యక్తులు ప్రవేశించ కూడదని స్పష్టం చేసారు. మండలాల వారీగా మృతి చెందిన ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల వివరాలను, కారణాలపై ఆరా తీసారు. విద్యార్థులు మృతి చెందితే ప్రభుత్వం నిర్దేశించిన 17 కాలమ్స్ ప్రొఫార్మాలో కచ్చితమైన రిపోర్టులు సమర్పించాలని ఆదేశించారు. సహాయ గిరిజన సంక్షేమాధికారులు ప్రతి రోజు ఒక ఆశ్రమ పాఠశాలను సందర్శించి తనిఖీ చేయాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై నివేధికలు సమర్పించాలని చెప్పారు. ఆశ్రమ పాఠశాలలకు టెండరులో ఖరారు చేసిన నిత్యావసర సరుకులు సరఫరా చేయాలని, నిల్వ సరుకులు పంపిస్తే సంబంధిత టెండరుదారునిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ల సేవలను ఎటిడిబ్ల్యూఓ వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ ఉపసచాలకులు ఐ. కొండల రావు, 11 మండలాల సహాయ గిరిజన సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

అరకు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి సివేరి దొన్ను దొర

ప్రజాశక్తి -అరకులోయ రూరల్: తుపాన్‌తో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని టీడీపీ అరకు నియోజక వర్గ ఇన్చార్జి సివేరి దొన్ను దొర డిమాండ్ చేశారు. మంగళవారం అరకువేలి మండలంలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. అరకులోయ నియోజకవర్గంలో మిచౌంగ్ తుఫాను కారణంగా పంట నష్టం పై ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో పర్యటించి అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గం పరిధిలో మండలాల్లో అనంతగిరి మండలం కొండిభా పంచాయితీ సింగర్బ గ్రామంలో వరి, చోల్లు,రాజ్మా, పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రభుత్వం నేటికీ నష్ట పరిహారం చెల్లించలేదని తెలిపారు, డుంబ్రిగుడ మండలం కొర్రాయి పంచాయతీలో సోల్లు పంటలకు తీవ్రంగా నష్టం వాట్టిలిందన్నారు.అరకులోయ నియోజకవర్గంలో పంట నష్టం జరిగి వారం రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం అంచనా వేయలేదని వారు తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పరిశీలన కమిటి బందం చంద్రశేఖర్, పెదలబుడు సర్పంచ్ పి దాసుబాబు, టిడిపి నాయకులు జగనాధం, వార్డు సభ్యులు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దొన్నుదొర

విద్యార్థినులకు ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం నగదును అందిస్తున్న శ్యామ్ గణేష్

ప్రజాశక్తి- అరకులోయ రూరల్: మండలంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న తల్లిదండ్రులు లేని ఐదుగురు గిరిజన పేద విద్యార్థినులను అరకువేలి శ్యామ్ గణేష్ మెడికల్ షాప్ యాజమని 26 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మారుమూల గ్రామాలకు చెందిన కొర్ర రాణి, పూజారి వెంకట లక్ష్మీ, కిముడు శాంతి,కొర్ర అంకరి, బిడ్డ శైలజలకు పరీక్ష ఫీజ్ చెల్లించుటకు అర్థికంగ ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న శ్యామ్ గణేష్ మెడికల్ యజమాని గణేష్ ఒక్కొక్క విద్యార్థినులకు 5,000 చొప్పున మొత్తం ఇరవై ఆరు వేలు రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ పి చలపతిరావు, కొర్ర వెంకట్, వీఆర్వో చిట్టిబాబు పాల్గొన్నారు.

సచివాలయాల్లో పారదర్శకంగా సేవలు

- ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి-పాడేరు : గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజలకు పారదర్శకమైన సేవలందించేందుకు అవకాశం ఏర్పడిందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలం సలుగు గ్రామ సచివాలయాన్ని శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ,గాంధీజీ ఆశయాల సాధన దిశగానే గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గెమ్మెలి అప్పలకొండ, ఎంపీటీసీ చిప్పాడ మీనా, సీనియర్ నాయకులు గంగరాజు, సచివాలయ కన్వీనర్లు రంగసింగి రామనాయుడు, రొబ్బా కృష్ణారావు, వంతల భీమేశ్వరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి మంగ్లన్న దొర, మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా పంచాయతీ రాజ్ కమిటీ అధ్యక్షుడు గబ్బాడి చిట్టిబాబు, సర్పంచులు పాంగి రాంబాబు, కిల్లో పరమేశ్వరి పాల్గొన్నారు.

పది గ్రేడు పాయింట్లు సాధించాలి

ప్రజాశక్తి -పాడేరు: ప్రత్యేక బోధనా తరగతులను సద్వినియోగం చేసుకుని పదికి పది గ్రేడ్ పాయింట్లు విద్యార్థులు సాధించాలని ఐటిడిఏ ఎ ఓ వి.అభిషేక్ సూచించారు. గుత్తులపుట్టు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో పది విద్యార్థులకు నిర్వహిస్తున్న సూపర్ ఫిఫ్ట్ శిక్షణా తరగతులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలను బోధించారు. వివిద పాఠ్యాంశాలలో ప్రశ్నలు వేసి విద్యార్థులు జవాబులు చెప్పడంపై సంతృప్తి వ్యక్తం చేసారు. విద్యార్థులకు హెమోగ్లోబిన్పరీక్షలు, వైద్య పరీక్షలపై ఆరాతీసారు. విద్యార్థులకు అదనపు స్టడీ మెటీరియల్, దుప్పట్లను పంపిణీ చేసారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను పక్కాగా అమలు చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలలోని ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమాధికారి ఎల్.రజని, ప్రధానోపాధ్యాయురాలు సింహచలం, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

ముగిసిన సర్ సొరాబ్జీ మెమోరియల్ క్రికెట్ లీగ్

క్రికెట్ విజేతలతో సెంట్రల్ బ్యాంకు సిబ్బంది

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోన్ ఆధ్వర్యాన విశాఖపట్నంలో నిర్వహించిన సర్ సొరాబ్జీ పోచ్కన్వాలా మెమోరియల్ సెంట్రలైట్స్ క్రికెట్ లీగ్-2023 పోటీలు విజయవంతంగా ముగిసాయి. ఈ పోటీలను హైదరాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్, విశాఖపట్నం రీజనల్ హెడ్ నరేష్ కుమార్ అహిర్వార్ ప్రారంభించారు. ఈ పోటీల్లో విశాఖపట్నం, హుబ్లీ, బెంగళూరు, గుంటూరు, విజయవాడ, హైదరాబాద్, వరంగల్ జట్లు పోటీపడ్డాయి. విజయవాడతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గుంటూరు జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజనల్ హెడ్ వివేక్ వాత్సవ, వరంగల్ రీజనల్ హెడ్ పంకజ్ కుమార్, గుంటూరు రీజనల్ హెడ్ శ్రీజయ్ మండపె, ఎజిఎమ్ అనుపమ్ అవాద్వల్, ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

17న ఎక్స్-సర్వీస్‌మెన్ జాబ్ మేళా

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : రక్షణ మంత్రిత్వ శాఖ, డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్ ఆధ్వర్యాన ఈ నెల 17వ తేదీన విశాఖపట్నంలోని ఐఎన్ఎస్ శాతవాహన హెచ్ఎడిఆర్ గ్రౌండ్స్‌లోని ఎక్స్-సర్వీస్‌మెన్ జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నామని నేవీ అధికారులు తెలిపారు. మాజీ సైనికులకు ఉపాధి కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల మాజీ సైనికులకు వేదిక వద్ద ఉదయం 9 నుంచి 11:30 గంటల వరకు రిజిస్ట్రేషన్ నిర్వహిస్తామని తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనే వారు ఎక్స్-సర్వీస్‌మెన్ కార్డు, ఫొటోతో కూడిన తాజా బయోడేటా ఐదు కాపీలు తీసుకురావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు seopadgr@desw.gov.in, Cdr Rahil Ral drzspne@desw.gov.in వెబ్‌సైట్: http://www.derindia.gov.in, 020-26102838, 020-26334319 నెంబర్లను సంప్రదించాలని, తూర్పు నావికా దళం పరిధిలో ఐఎన్ఎస్ శాతవాహన అధికారి యాదవ్ 091 9137715795, 0891-2812164 సంప్రదించాలని సూచించారు.

డిఎవి పాఠశాలలో బయోమెట్రిక్

బయోమెట్రిక్ పని చేసే విధానాన్ని వివరిస్తున్న సబ్ ఇంజనీర్ విజయలక్ష్మి

ప్రజాశక్తి -సీలేరు : జీకే వీధి మండలం సీలేరు డిఏవి పబ్లిక్ స్కూల్లో బుధవారం నుంచి బయోమెట్రిక్ అమల్లోకి వస్తుందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓం నమశ్శివాయ వెల్లడించారు. స్థానిక విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ బయోమెట్రిక్ సంబంధించిన పరికరాలను ఏపీ జెన్కోకో టెలికమ్యూనికేషన్ సబ్ ఇంజనీర్, సిబ్బంది డిఏవి పాఠశాలలో మంగళవారం అమర్చినట్లు చెప్పారు. ఇకనుంచి పాఠశాల పని దినాలలో ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉదయం బయోమెట్రిక్ వేసి విధులు హాజరై, సాయంత్రం బయోమెట్రిక్ వేసి వెళ్లాల్సి ఉందని పేర్కొన్నారు. పాఠశాల నుంచి ఏపీ జెన్కో అకౌంట్ సెక్షన్‌కి బయోమెట్రిక్ అనుసంధానం చేశారన్నారు. బయోమెట్రిక్ ఆధారంగానే జీతాలు చెల్లించే విధంగా ఏపీ జెన్కో యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, బాల నరేష్, పీఈటి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు, డస్ట్ బిన్ల పంపిణీ

డస్ట్ బిన్లను పంపిణీ చేస్తున్న జెడ్‌పిటిసి

ప్రజాశక్తి -కొయ్యూరు : అరకు ఎంపీ గొడ్డేటి మాధవి ఎంపీ ల్యాడ్స్ నిధులు నుంచి కొనుగోలు చేసిన వీధి దీపాలు, డస్ట్ బిన్లను జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, వైయస్సార్సీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొడ్డేటి మహేష్, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, ఎంపీడీవో లాలం సీతయ్య మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులకు వీటిని అందజేశారు. డస్ట్ బిన్ల ద్వారా పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వ్యాపారాల్లో మోసాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అడ్డతీగల : మండల కేంద్రంలో వర్తక వ్యాపార సంస్థలలో వినియోగదారులను మోసగిస్తున్న వైనంపై వినియోగదారుల సంఘం అధ్యక్షులు మామిడి చెన్నారెడ్డి మంగళవారం అడ్డతీగల తహశీల్దారు తాతారావు వారికి, సిఐ రాంబాబు, ఎస్సై అప్పలరాజులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని షాపుల్లో ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వినియోగదారులు కొనుగోలు చేసేటప్పుడు రసీదులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డొక్కులూరి సంగీత, తమదాల కృష్ణారెడ్డి, వీర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -కొయ్యూరు : కొయ్యూరు మండలం, చీడిపాలెం రైతు భరోసా కేంద్రంలో ఈనెల 13న ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నామని మండల వ్యవసాయ అధికారి డి.ఉమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని వెల్లడించారు.

నాటు సారా, గంజాయి అనర్థాలపై అవగాహన

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ మోహన్‌కుమార్

ప్రజాశక్తి - రంపచోడవరం : మండలం నూనేపల్లి గ్రామంలో స్థానిక సిఐ వాసా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సై మోహన్ కుమార్, అడిషనల్ ఎస్సై ఎంఆర్‌కే రాజు మంగళవారం పరివర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ నాటు సారా వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు తెలియజేశారు. గంజాయి అమ్మకం, రవాణాలో పడి యువకులు తమ జీవితాలని పాడు చేసుకోవద్దని హితవుపలికారు. రోడ్ ప్రమాదాలు, ఆన్లైన్ మోసాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గ్రామాల్లో మైత్రీ సమావేశాలు

కొయ్యూరు : మండలంలోని బాలారం, కంఠారం, నడింపాలెం, లుబ్బర్తి, కాకరపాడు, గన్నర్లపాలెం, మర్రివాడ తదితర గ్రామాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యాన మంగళవారం మైత్రి సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొయ్యూరు ఎస్సై రాజారావు మాట్లాడుతూ ప్రజలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో తాగునీటి, రహదారి సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లోని ప్రజలు వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.

మాట్లాడుతున్న కొయ్యూరు ఎస్ఐ రాజారావు

స్టీల్ కార్మికుల సమస్యలపై వినతి

ఎస్‌సి కమిషన్ సభ్యుడిని కలిసిన స్టీల్ ఎస్‌సి,ఎస్‌టి అసోసియేషన్

ప్రజాశక్తి - ఉక్కునగరం : కార్మికుల సమస్యలను జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు సుభాష్ రామ్‌నాథ్ పార్థి దృష్టికి స్టీల్‌ప్లాంట్ ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ నాయకులు తీసుకెళ్లారు. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేసి ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగించడం ద్వారా రిజర్వేషన్లు కొనసాగి, సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. నాలుగేళ్ళుగా స్టీల్‌ప్లాంట్‌లో ప్రమోషన్లు లేకపోవడంతో ఉన్నత పదవులు పొందకుండానే ఉద్యోగ విరమణ చేయాల్సి వస్తోందని, కమిషన్ జోక్యం చేసుకుని సత్వరమే ప్రమోషన్స్ ఇచ్చేలా ఆదేశాలివ్వాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌కు దాదాపు 18వేలు మంది కాంట్రాక్టు కార్మికుల్లో ఒక్కశాతమైన ఎస్‌సి,ఎస్‌టిలు లేరని,దీనిపై స్పందించాలని కోరారు. జూనియర్ ఆఫీసర్ టెస్ట్ నిర్వహించి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ప్రమాదంలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు బీమా చెల్లింపులో జాప్యం చేస్తున్న న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీపై కమిషన్ చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. స్టీల్‌ప్లాంట్ ఎస్‌సి, ఎస్‌టి సంఘ నాయకులు బోండా తౌడన్న, బయ్యే మల్లయ్య, ఎస్ సత్యనారాయణ, దాసరి పుల్లారావు, ఎస్ మోహన్ బాబు, ఫణింద్రబాబు, గణేష్, ఎల్‌వి రమణ, కెవి రత్నం బీడీ నాయక్, అప్పారావు పైడి కొండలరావు. ఎస్‌సి,ఎస్‌టి లైజన్ ఆఫీసర్ వి తిరుపతిరావు, సెల్ ఆఫీసర్ ఎన్ఎస్ఆర్ఎం ప్రసాద్ పాల్గొన్నారు.

బాధితులకు జాతీయ ఎస్‌సి కమిషన్ అండ

సీతమ్మధార : దొమ్మేరులో మృతి చెందిన దళిత యువకుడు బొంత మహేంద్ర, కోడికత్తి కేసులో బాధితుడు శ్రీను కుటుంబాలకు జాతీయ ఎస్‌సి కమిషన్ అండగా ఉంటుందని కమిషన్ సభ్యుడు సుభాష్ పార్థీ భరోసానిచ్చారు. మంగళవారం నోవాటెల్ హోటల్‌లో జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యుడు సుభాష్‌ను విదసం ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు ఆధ్వర్యంలో దొమ్మేరులో మృతి చెందిన దళిత యువకుడు బొంత మహేంద్ర సోదరుడు రమేష్, కోడికత్తి కేసు నిందితుడు జనపల్లి శ్రీనివాసరావు సోదరుడు సుబ్బరాజు కలిసి వినతిపత్రాలను అందజేసి, న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యుడు సుభాష్‌కు విదసం వెంకటరావు పూర్తి వివరాలను తెలియజేశారు. దొమ్మేరులో బొంత మహేంద్ర చావుకు కారణమైన వారిని 20రోజులైనా అరెస్ట్ చేయకుండా ఉద్దేశ్యపూర్వకంగా పోలీసులు తాత్సారం చేస్తున్నారని దోషులు కోర్టును మభ్యపెట్టి బెయిల్ పొందేలా చేశారన్నారు. అట్రాసిటీ కేసు దర్యాప్తులో నిర్లక్ష్యం వహించిన పోలీసులపై సెక్షన్ 4 కింద చర్యలు చేపట్టాలని కోరారు.

కోడి కత్తి కేసులో జైల్లో ఉన్న నిందితుడు శ్రీనివాసరావు జైలు అధికారులు అనుమతితో పెట్టుకున్న దరఖాస్తును కమిషన్‌కు వెంకటరావు అందజేశారు. ఈ కేసులో కుట్ర, టెర్రరిస్ట్ జాడలు లేవని ఎన్ఐఎ స్పష్టం చేసిన నేపథ్యంలో కేసును ఎన్ఐఎ నుంచి ఎపి పోలీసులకు బదలాయించాలని కోరారు. దీనిపై కమిషన్ సభ్యులు సుభాష్ పార్థీ సానుకూలంగా స్పందించారని వెంకటరావు తెలిపారు. కార్యక్రమంలో విదసం తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ బొంత శ్యామ్, రవి ప్రకాష్, బొంత బోసుబాబు, బేరి నాగేశ్వరరావు, బూల భాస్కరరావు, మూర మహేష్, బంటు కృష్ణారావు, బల్ల కుమార్, దొమ్మేరు, ముమ్మిడివరం నుంచి బాధితుల బంధువులు పాల్గొన్నారు.

15 మంది ఆసుపత్రి సిబ్బంది రక్తదానం

రక్తదానం చేస్తున్న ఆసుపత్రి సిబ్బంది

ప్రజాశక్తి - రంపచోడవరం : స్థానిక ఏరియా ఆసుపత్రిలో సోమ, మంగళవారాల్లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 15 మంది ఆసుపత్రి సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మి తెలిపారు. ఆసుపత్రిలో రక్తం లేని కారణంగా స్వచ్ఛందంగా ఎవరైనా రక్తదానం చేయవచ్చని సిబ్బందికి తెలియచేసిన వెంటనే వారు స్పందించి రక్తదానం చేసినట్లు చెప్పారు. రక్తదానం చేయడం వల్ల అనేక మంది ప్రాణాలు కాపాడుగలుగుతున్నామని పేర్కొన్నారు. రక్తం ఇచ్చిన వారికి అభినందనలు తెలిపారు.

ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-రంపచోడవరం : విద్యుత్ బ్లడ్ డోనర్స్ వాలంటరీ అసోసియేషన్ ద్వారా విద్యుత్ అధికారులు, ఉద్యోగులు రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో గర్భిణులు, పిల్లలు, జనరల్ వార్డుల్లోని వందమంది పేషెంట్లకు దుప్పట్లు, పళ్ళు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ టివియస్‌యన్.మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యమ్‌డి యూసఫ్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ కె.ఆదినారాయణ మూర్తి, అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ విశ్వనాధ్ చందూరి, ఉద్యోగులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' కిట్లు పంపిణీ

స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి లలితకుమారి

ప్రజాశక్తి- మారేడుమిల్లి : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి సంబంధించిన కిట్లను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కుమారి సార్ల లలిత కుమారి, జడ్పిటిసి గొర్లె బాలాజీ బాబు, ఎంపీడీవో ఏ వీర కిషోర్, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

'అగ్నిపథ్'పై అవగాహన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : అగ్నిపథ్ పథకంపై అవగాహన పెంచేందుకు, తూర్పు నౌకాదళ కమాండ్ వివిధ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో ఔట్రీచ్ కార్యకలాపాలను నిర్వహించింది. ఈ ప్రచారంలో భాగంగా, ఐఎన్ఎస్ విశ్వకర్మ విశాఖపట్నం నుంచి వచ్చిన బృందం పిట్టలవానిపాలెం, చెరుకుపల్లి, రేపల్లె, నిజామాపట్నం, బాపట్ల అర్బన్‌లోని పాఠశాలలు, కళాశాలలో అగ్నివీరుడుగా సాయుధ దళాలలో చేరడానికి విద్యార్థులను ప్రేరేపించింది. అనకాపల్లి జిల్లాలోని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నేవల్ ఆఫీసర్-ఇన్‌చార్జ్ ఇంటరాక్టివ్ ప్రసంగం చేశారు.